తెలంగాణ స్వరాష్ట్ర సమరయోధ పత్రిక
# జనంసాక్షి
www.janamsakshi.org
మెదక్ - మహబూబ్‌నగర్
సంగారెడ్డి | సిద్దిపేట
జోగులాంబ గద్వాల
వనపర్తి | నారాయణపేట
నాగర్ కర్నూల్
శనివారం
13 ఏప్రిల్ 2024
పేజీలు : 08



మహబూబ్ నగర్ పట్టణంలోని ప్రభుత్వ బాలుర జూనియర్ కళాశాలలో మహబూబ్ నగర్ స్థానిక సంస్థల నియోజకవర్గ శాసన మండలి ఉప ఎన్నిక పోలింగ్ బ్యాలెట్ బాక్స్‌లను భద్ర పరచిన స్ట్రాంగ్ రూం భద్రత ఏర్పాట్లు శుక్రవారం జిల్లా ఎన్నికల అధికారి, జిల్లా కలెక్టర్ జి రవి నాయక్ తనిఖీ చేశారు.
మహబూబ్ నగర్ బ్యూరో (జనం సాక్షి)

# ఉమ్మడి జిల్లా కమలంలో కుదుపు..!



## ఎన్నికల వేళ అరుణమ్మకు షాక్..?

## బీజేపీకి ముగ్గురు సీనియర్ నాయకులు రాజీనామా

- రాజీనామా చేసిన నాయకులకు కాంగ్రెస్, బిఆర్ఎస్ గాలం?
- రంగంలో దిగిన అధిష్ఠానం

**నారాయణపేట జిల్లా బ్యూరో(జనం సాక్షి):**

ఎన్నికల వేళ నారాయణపేట జిల్లాలో బిజెపికి రాష్ట్ర నాయకులు పార్టీకి రాజీనామా చేసిన ఒక కుదుపు కుదిపించారు.పార్లమెంట్ బిజెపి అభ్యర్థి డి.కే.అరుణ వైఖరికి నిరసనగా బిజెపి రాష్ట్ర నాయకులు కే రతంగ్ పాండు రెడ్డి ,జలంధర్ రెడ్డి,మైనార్టీ మోర్చా రాష్ట్ర కార్యదర్శి మహబూబ్ అలీ, నారాయణపేట జిల్లా ప్రధాన కార్యదర్శి రఘు రామయ్య గౌడ్ పార్టీకి రాజీనామా లేఖను బుధవారం రాత్రి రాష్ట్ర అధ్యక్షుడు కిషన్ రెడ్డికి పంపారు.ఇన్నాళ్లు తమకు పార్టీ ఇచ్చిన ప్రాధాన్యతకు కృతజ్ఞతలు తెలిపారు. దీంతో ఎన్నికలు ముంచుకొస్తున్న తరుణంలో ప్రధాన నాయకులు పార్టీకి రాజీనామా చేయడం పార్టీ పార్ల మెంట్ అభ్యర్థి అరునమ్మకు ఊహించని పరిణామం.దీంతో పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు కిషన్ రెడ్డి, రాష్ట్ర ప్రధాకార్యదర్శులు, స్థానిక సీనియర్ నేత నాగురావు నామాజీ, స్వయాన డి.కే.అరుణ రంగంలోకి దిగి రాజీ నామా చేసిన నాయకులను బుజ్జగించే ప్రయత్నాలు చేపట్టారు. సందట్లో సడేమియా అంటూ రాజీనామా చేసిన నాయకులకు అటు బిఆర్ఎస్, ఇటు కాంగ్రెస్ నాయకులు తమ తమ పార్టీలో చేరాలని గాలం వేస్తున్నారు. ఈ పిటముడి విడిపోవాలంటే రెండు మూడు రోజులు గడిస్తే చెప్పలేమని ఆయా పార్టీల నాయకులు వాపోతున్నారు.



## బిజెపి అభ్యర్థి భరత్ ప్రసాద్ గెలుపుకై ఇంటింటా ప్రచారం

శ్రీరంగాపురం ఏప్రిల్ 12 (జనం సాక్షి)

శ్రీరంగాపురం మండలం నాగసానిపల్లి పల్లి గ్రామంలో మండల అధ్యక్షుడు వెంకటస్వామి ఆధ్వర్యంలో బిజెపి ఎంపీ అభ్యర్థి పోతుగంటి భారత ప్రసాద్‌కి మద్దతుగా ఇంటింటి ప్రచారం నిర్వహించారు. 4లో..

### శాంతి భద్రతల పరిరక్షణ కొరకే

# కమ్యూనిటీ కాంటాక్ట్ ప్రోగ్రాం

## అనుమానిత వ్యక్తులు కనిపిస్తే పోలీసులకు సమాచారం ఇవ్వండి



పెట్ మండలం హన్మండ్ల గడ్డ, రామ్ నగర్ ఏరియాలో శుక్రవారం 40 మంది పోలీస్ సిబ్బందితో సాయంకాలం ఐదు నుంచి ఏడు వరకు కమ్యూనిటీ కాంటాక్ట్ ప్రోగ్రాం నిర్వహించారు. ఈ సందర్భంగా డిఎస్పీ స్థానిక ప్రజలతో మట్లాడుతూ.. ప్రజల రక్షణ గురించి ప్రజలలో భద్రతాభావం ప్రజల సమస్యలు నేరుగా తెలుసుకొనే అవకాశం ఉంటుందని ఈ కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగిందని తెలిపారు. పట్టణ, గ్రామంలో, కాలనీలో ఎవరైనా కొత్త వ్యక్తులు గాని నేరస్తులు కానీ వచ్చి షెల్టర్ తీసుకుంటున్నారా అనే విషయం కూడా తెలుస్తుందన్నారు. నేర రహిత గ్రామలుగా చేయలనే జిల్లా ఎస్పీ ఉద్దేశ్యంతోనే ఈ కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. 4లో..

## సరైన పత్రాలు లేని 28 వాహనాలు స్వాధీనం

**వనపర్తి బ్యూరో ఏప్రిల్ 12 (జనం సాక్షి)**

వనపర్తి జిల్లా ఎస్పీ రక్షిత కె. మూర్తి, ఆదేశాల మేరకు డీఎస్పీ జె వెంకటేశ్వరరావు ఆధ్వర్యంలో వనపర్తి జిల్లా గోపాల్



## గంజాయి సేవిస్తున్న నలుగురు యువకుల అరెస్ట్

### 4 సెల్ ఫోన్లు, గంజాయి ప్యాకెట్లు ,మద్యం సీసాలు పల్సర్ బైక్ స్వాధీనం చేసుకున్న టాస్క్ ఫోర్స్ పోలీసులు

**కొల్హారం ఏప్రిల్ 12 (జనం సాక్షి)**

మండలం పోతంశెట్టిపల్లి చౌరస్తా సమీపంలో పంట పొలాలలో గంజాయి సేవిస్తున్న నలుగురు యువకులను శుక్రవారం టాస్క్ ఫోర్స్ పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. 4లో



## శ్రీ వెంకటేశ్వర స్వామి 18వ వార్షిక కళ్యాణోత్సవం

**చిన్న శంకరంపేట ఏప్రిల్ 12 (జనం సాక్షి)**

గజ గట్లపల్లి గ్రామంలో పురాతన శ్రీ వెంకటేశ్వర స్వామి దేవాలయంలో వార్షిక కళ్యాణోత్సవంలో భాగంగా శుక్రవారం శ్రీదేవి భూదేవి సమేత శ్రీ వెంకటేశ్వర స్వామి వారి 18వ వార్షిక కళ్యాణోత్సవం జరుపబడినది కళ్యాణ్ ఉత్సవంలో భాగంగా ఉదయం 10 గంటలకు శ్రీ విశ్వక్షణ ఆరాధన భగవత్ పుణ్యాహవచనం రక్షాబంధనం వంశిక ధారణ యజ్ఞోప విత ధారణ కన్యాదానం మాంగల్య ధారణ మరియు భక్తులచే ఒడి బియ్యం సమర్పించడం జరిగినది. మధ్యాహ్నం రెండు గంటలకు ఏనుగుల సత్యనారాయణ సుశీల దంపతులచే మరియు కందుకూరి రవీందర్ మీనా మాజీ సర్పంచ్ దంపతులచే కందుకూరి బ్రదర్స్ తో అన్నదాన కార్యక్రమం నిర్వహించబడినది. సాయంత్రం ఐదు గంటలకు శ్రీదేవి భూదేవి సమేత వెంకటేశ్వర స్వామి వారి సేవా కార్యక్రమం కళ్యాణోత్సవం వైఖానస ఆగమం ప్రకారం గా నిర్వహించే ప్రకారంగా ఆశీర్వదించినట్లు ఆలయ వంశపారంపర్య అర్చకుడు నేరెళ్ల భీష్మాచార్యులు తెలిపారు. ఇట్టి కార్యక్రమంలో గజగట్లపల్లి గ్రామస్తులు పాల్గొన్నారు.

## నేడు మాగనూర్, కృష్ణ మండలాల బిఆర్ఎస్ విస్తృత స్థాయి సమావేశం

**మాగనూర్ మండలం ఏప్రిల్ 12(జనం సాక్షి):**



మక్తల్ నియోజకవర్గ బి ఆర్ ఎస్ మాగనూర్, కృష్ణ మండలాల బిఆర్ఎస్ కార్యకర్తల విస్తృత స్థాయి సమావేశం ఈ నెల 13 ఉదయం 9:00 గంటలకు హిందూపూర్ భాసవేశ్వర కల్యాణ మంటపంలో జరుగుతుందని మాగనూర్ మండల బి ఆర్ ఎస్ అధ్యక్షుడు కడుమూరు ఎల్లారెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సమావేశం మక్తల్ మాజీ శాసనసభ్యులు చిట్టెం రాంమోహన్ రెడ్డి అధ్యక్షతన జరుగుతుందని తెలిపారు. పార్లమెంట్ ముఖ్య అతిథిగా ఎంపి పార్లమెంట్ అభ్యర్థి మన్నే శ్రీనివాస్ రెడ్డి, మాజీ మంత్రులు నిరంజన్ రెడ్డి, శ్రీనివాస్ గౌడ్,జిల్లా అధ్యక్షుడు రాజేందర్ రెడ్డి, మాజీ ఎమ్మెల్యే ఆల వెంకటేశ్వర్ రెడ్డి పాల్గొంటారని తెలిపారు. ఎన్నికల సందర్భంగా రెండు మండలాల బిఆర్ఎస్ పార్టీ ప్రజా ప్రతినిధులు నాయకులు కార్యకర్తల రెండు మండలాల కార్యకర్తలు అధికసంఖ్యలో పాల్గొని సమావేశాన్ని జయప్రదం చేయాలని కోరారు.



## ఛలో జనగామకు తరలివెళ్లిన కాంగ్రెస్ శ్రేణులు

**చేర్యాల ఏప్రిల్ 12 (జనం సాక్షి):**

జనగామ పట్టణంలోని క్రిస్టన్ కళాశాల గ్రౌండ్‌లో జరిగే నియోజకవర్గ విస్తృత స్థాయి కాంగ్రెస్ కార్యకర్తల సమావేశానికి శుక్రవారం చేర్యాల మండల కేంద్రంతోపాటు ఆయా గ్రామాల నుండి కాంగ్రెస్ శ్రేణులు వాహనాల్లో భారీగా తరలి వెళ్లారు. భువనగిరి పార్లమెంటు ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ ఎంపీ అభ్యర్థి చామల కిరణ్ కుమార్ రెడ్డి గెలుపే లక్ష్యంగా ఎన్నికల ప్రచార కార్యచరణపై ఈ సమావేశంలో చర్చించనున్నట్లు కాంగ్రెస్ నాయకులు తెలిపారు.

# నేటి యువగర్జన సభను విజయవంతం చేయాలి

**యూత్ నాయకులు సయ్యద్ కలియుద్దీన్**

**దౌల్తాబాద్ ఏప్రిల్ 12(జనం సాక్షి)**



దౌల్తాబాద్‌లో నేడు జరిగే దుబ్బాక నియోజకవర్గ యువగర్జన సభను విజయవంతం చేయాలని యూత్ నాయకులు సయ్యద్ కలిలోద్దీన్ అన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ పార్లమెంట్ ఎన్నికల సందర్భంగా మండల కేంద్రమైన దౌల్తాబాద్ వి ఆర్ ఆర్ గార్డెన్‌లో నేడు నిర్వహించే దుబ్బాక నియోజకవర్గ యువగర్జన సభను విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. దుబ్బాక నియోజకవర్గ యువగర్జన సభకు ముఖ్య అతిథిగా మాజీ మంత్రి, సిద్దిపేట శాసనసభ్యులు తన్నీరు హరీష్ రావు, బిఆర్ఎస్ జిల్లా అధ్యక్షులు, దుబ్బాక శాసనసభ సభ్యులు కొత్త ప్రభాకర్ రెడ్డి, మెదక్ బిఆర్ఎస్ ఎంపీ అభ్యర్థి, మాజీ కలెక్టర్, వెంకట్ రామ్ రెడ్డిలు హాజరవుతున్నట్లు తెలిపారు. ఈ యువగర్జన సభకు దుబ్బాక నియోజకవర్గంలో ప్రతి గ్రామం నుండి బిఆర్ఎస్వి నాయకులు, యూత్ నాయకులు, మాజీ సర్పంచులు, ఎంపిటిసిలు, ప్రజాప్రతినిధులు, పెద్ద సంఖ్యలో హాజరై విజయవంతం చేయాలని కోరారు.

## బిఆర్ఎస్‌కి హరి నారాయణ్ బట్టడ్ రాజీనామా

**నారాయణపేట జిల్లా బ్యూరో (జనం సాక్షి):**



మున్సిపల్ వైస్ చైర్మన్ హరి నారాయణ్ బట్టడ్ శుక్రవారం బిఆర్‌యస్ పార్టీకి రాజీనామా చేశారు. తన రాజీ నామ లేఖను బిఆర్‌యస్ పట్టణ అధ్యక్షులు విజయ సాగర్‌కు సమర్పించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతు బిఆర్ యస్ నాయకులు పాలకులు అధికారులు తన వార్డుతోపాటు పట్టణంలో సంబందించిన పలువార్డుల్లో అభివృద్ది పనుల్లో నిర్లక్ష్యం చూపుతూ కక్ష సాధింపుతో పక్షపాత ధోరణి చూపుతున్నారని అన్నారు. తన ఊపిరి ఉన్నంత వరకు లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో సమాజానికి నిరంతరం సేవలు అందింస్తానన్నారు.

# హమాలి కార్మికులకు సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయాలి

**తెలంగాణ ప్రగతిశీల హమాలీ అండ్ రైస్ మిల్ వర్కర్స్ యూనియన్ రాష్ట్ర అధ్యక్షులు వెంకటేష్**

**మక్తల్ ఏప్రిల్ 12 (జనం సాక్షి)**

హమాలి కార్మికులకు సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయాలని తెలంగాణ ప్రగతిశీల హమాలీ అండ్ రైస్ మిల్ వర్కర్స్ యూనియన్ రాష్ట్ర అధ్యక్షులు వెంకటేష్ అన్నారు. మక్తల్ పట్టణ కేంద్రంలో బజారు హమాలీ కార్మికులు ఏఐటీయుసి నుండి ఐఎఫ్టియు సంఘంలో చేరారు. ఈ సందర్భంగా తెలంగాణ ప్రగతిశీల హమాలీ అండ్ రైస్ మిల్ వర్కర్స్ యూనియన్ రాష్ట్ర అధ్యక్షులు వెంకటేష్ మాట్లాడుతూ రాష్ట్రవ్యాప్తంగా పనిచేస్తున్నటువంటి హమాలీ కార్మికులకు ప్రభుత్వం ఎలాంటి చట్టాలను అమలు చేయడం లేదని అన్నారు. హమాలి కార్మికులు ప్రమాదాల బారిన పడిన ఎలాంటి బీమా సౌకర్యాలు కల్పించలేదని అన్నారు. అసంఘటిత రంగంలో పనిచేస్తున్నటువంటి గంజి ఆమాలీలు, బజార్ ఆమాలీలు, ఎఫ్సీఐ అమాలీలు, ట్రాన్స్పోర్ట్ అమాలీలు తదితరాలు జీవితాలు అగమ్య



గోచరంగా ఉన్నాయని అన్నారు. కూలీ గిట్టుబాటు కాక అమాలి కార్మికుల కుటుంబాలు తీవ్రమైన ఇబ్బందులను ఎదుర్కొంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. బరువులు ఎత్తి వెన్నెముక సమిసిపోయి అనారోగ్యంతో ఆస్పత్రుల పాలవుతున్నారని వీరికి ఈఎస్ఐ చట్టాన్ని అమలు చేయాలని డిమాండ్ చేశారు. ఎన్నికల సందర్భంగా పాలకులు కార్మికులకు మాయ మాటలు చెప్పి ఓట్లు దండుకొని తదనంతరం కార్మికుల గురించి ఆలోచించడం మానివేస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. సంపద సృష్టించే కార్మికుల పట్ల ప్రభుత్వాలు నిర్లక్ష్యం వహిస్తున్నాయని అన్నారు. కార్మికుల కోసం ఉండాల్సిన ప్రభుత్వాలు యజమానుల వత్తాసు పలుకుతున్నాయని ద్వేషించారు. ఏఐటీయూసీ సంఘం నుండి ఐఎఫ్టియు సంఘంలోకి చేరినందుకు అమాలి కార్మికులను అభినందించారు. సంఘటితంగా సంఘ నాయకత్వం కింద కార్మికులు ముందుకు పోవాలని తమ సమస్యల పరిష్కారం కోసం పోరాట మార్గాన్నే అనుసరించి విజయం సాధించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో హమాలి కార్మికుడు లక్ష్మణ్, ఐఎఫ్టియు జిల్లా అధ్యక్షులు ఎస్ కిరణ్, ఎఐపికెయస్ జిల్లా అధ్యక్షులు భగవంతు, ఐఎఫ్టియు జిల్లా ఉపాధ్యక్షులు ఎజీ భుట్టో, పిడియస్‌యు రాష్ట్ర ఉపాధ్యక్షులు భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

# శ్రీరాముని ఆదర్శం తీసుకున్న వారికి ఎన్ని కష్టాలు వచ్చిన ఎదుర్కొనే శక్తి వస్తుంది

**మక్తల్ ఏప్రిల్ 12 (జనంసాక్షి)**



టిటిడి హిందూ ధర్మప్రచార పరిషత్తు ఆధ్వర్యంలో శ్రీరామ నవమి ఉత్సవాలు లో భాగంగా ఉట్కూర్ మండలంలోని బిజ్వార్ గ్రామంలో శ్రీమద్రామయణ సప్తాహ ప్రవచనములలో భాగంగా రెండవ రోజు టిటిడి ఉపన్యాసకులు శ్రీ దోర్వల్ల కృష్ణయ్య శ్రీరాముడు ధర్మ స్వరూపుడు అనే అంశంపై ధార్మిక ప్రవచనములు చేశారు. ఈ సందర్భంగా వారు రామాయణంలోని శ్రీరామ చంద్రున్ని యొక్క ధర్మ గుణాలను వివరించారు. రాముని యొక్క గుణాలను పాటించిన వ్యక్తికి ఎన్ని కష్టాలు వచ్చిన ఎదుర్కొనే శక్తి వస్తుంది అని అన్నారు. ధర్మ మార్గంలో ప్రయాణిస్తున్నప్పుడు కష్టాలు తప్పవని వాటిని ఎదురిదుతూ వెళ్ళినప్పుడే సుఖం,సంతోషం లభిస్తుందని తెలిపారు. ప్రతి ఒక్కరూ శ్రీరాముని జీవితం తెలుసుకొని వారు చూపిన మార్గంలో అనుసరిస్తే సమాజం ముడుపువ్వులు ఆరుకాయలుగా అభివృద్ధి చెందుతుందని,ఎవరికి కష్టాలు ఉండవని చెప్పారు. అధర్మం ఎక్కువైనప్పుడు ధర్మ రక్షణ కోసం భగవంతుడు మనిషి రూపంలో జన్మిస్తాడని అన్నారు. మనం చేసిన పనులే మనం స్వర్గం లేక నరకమ నిర్ణయిస్తాయని తెలిపారు. అశాశ్వతమైన సుఖాల కోసం ధర్మాన్ని మరిచినప్పుడే మనిషికి కష్టాలు వస్తాయి అని తెలిపారు. ధర్మ రక్షణ కోసం ప్రతి ఒక్కరూ కృషి చేయాలని కోరారు. భారత దేశ సంస్కృతి సంప్రదాయాలను కాపాడాడుటకు కంకణ బద్దులు కావాలని అన్నారు. మహాత్ముల యొక్క జీవిత చరిత్రలను రాబోయే తరానికి తెలియజేయాలని చెప్పారు. శ్రీమద్రామాయణ సప్తాహ ప్రవచనాలు బిజ్వార్‌కు కేటాయించినందుకు టీటీడీ ఉమ్మడి మహబూబ్ నగర్ జిల్లా కార్యనిర్వాహక అధికారి డాక్టర్ ఉత్తర పల్లి రామాచారి కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో భక్తులు హెచ్.నర్సింహా, వెంకప్ప గౌడ్, మహేష్ గౌడ్, రామాంజనేయులు, దత్తప్ప, అశోక్, శివా రెడ్డి, శ్రీనివాస్, దరిమిది నర్సింహా తదితరులు పాల్గొన్నారు.

# నేడు బిఆర్ఎస్ పార్టీ పటాన్చెరు నియోజకవర్గ స్థాయి సమావేశం

## హాజరుకానున్న మాజీ మంత్రి హరీష్ రావు

**పటాన్చెరు ఏప్రిల్ 12 (జనం సాక్షి)**

లోక్ సభ ఎన్నికల ప్రచారంలో భాగంగా బిఆర్ఎస్ పార్టీ మెదక్ అభ్యర్థి వెంకటరామిరెడ్డికి మద్దతుగా నేడు పటాన్చెరు పట్టణంలోని జిఎంఆర్ కన్వెన్షన్ సెంటర్లో సాయంత్రం నాలుగు గంటలకు పార్టీ పటాన్చెరు నియోజకవర్గ స్థాయి విస్తృత సమావేశం ఏర్పాటు చేసినట్లు స్థానిక శాసనసభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు. లోక్సభ ఎన్నికలలో వెంకట్రాంరెడ్డి విజయానికి అనుసరించాల్సిన విధి విధానాలు, ప్రచారం తదితర అంశాలపై సమావేశంలో చర్చించునున్నట్లు ఆయన తెలిపారు. ఈ సమావేశానికి మాజీ మంత్రి హరీష్ రావు ముఖ్య అతిథిగా హాజరు కాబోతున్నట్లు తెలిపారు. నియోజకవర్గ పరిధిలోని అన్ని స్థాయిల ప్రజాప్రతినిధులు, సీనియర్ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, శ్రేయోభిలాషులు భారీ సంఖ్యలో సమావేశానికి హాజరు కావాలని విజ్ఞప్తి చేశారు.

# ఈనెల 14న అయ్యప్ప సేవాసమితి ఆధ్వర్యంలో విషు పూజ కార్యక్రమం

- భక్తులందరూ ఆహ్వానితులే
- ఆలయ కమిటీ చైర్మన్ బి.

**చంద్రకాంత్ గౌడ్, అశోక్ గురుస్వామి**

**మక్తల్, ఏప్రిల్ 12 (జనంసాక్షి )**

ఈనెల 14న అయ్యప్ప స్వామి జన్మదినం సందర్భంగా ప్రతి సంవత్సరం శబరిమలై అయ్యప్ప స్వామి ఆలయంలో నిర్వహించే విషు పూజలు నిర్వహిస్తున్నట్లు అయ్యప్ప సేవా సమితి సభ్యులు, ఆలయ కమిటీ చైర్మన్ బి. చంద్రకాంత్ గౌడ్ గురు స్వామి, అశోక్ గౌడ్ గురు స్వామిలు శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా కార్యక్రమానికి సంబంధించిన వివరాలను వారు తెలియజేశారు. ఈనెల 14వ తేదీన మక్తల్



పట్టణంలోని అయ్యప్ప స్వామి దేవాలయంలో విశు పూజ కార్యక్రమ సందర్భంగా ఉదయం 5-00 గంటలకు ధ్వజారోహణము, 9:30 గంటలకు అభిషేకము, 10-30 గంటలకు పుష్పార్చన, భజన కార్యక్రమం, 12-00 గంటలకు పడిపూజ తదనంతరం మహా మంగళహారతి 1-00 గంటకు ప్రసాద వితరణ, అన్నదాన కార్యక్రమం నిర్వహించబడుతుందని వారు తెలిపారు. నాటి విషు పూజ కార్యక్రమ సందర్భంగా విశేష పూజ ప్రదాతగా, అన్నదాత ప్రభుగా మక్తల్ మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ పి. నరసింహ గౌడ్ వ్యవహరించనున్నట్టు వారు తెలిపారు. ఇట్టి విశేష విషుపూజా కార్యక్రమం ఆహ్వానితులుగా అయ్యప్ప స్వామి దేవాలయ భక్త బృందము మరియు అఖిలభారత అయ్యప్ప దీక్ష ప్రచార సమితి మక్తల్ శాఖ వారు ఆహ్వానిస్తున్నట్లు వారు తెలిపారు. 14న జరుప తలపెట్టిన విషు పూజ కార్య క్రమానికి అయ్యప్ప భక్తులు, మహిళలు, ఇతర భక్తులు ప్రతి ఒక్కరు హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని వారు కోరారు.



## కళ్యాణ వేడుకల్లో పాల్గొన్న ఎమ్మెల్యే

**నారాయణపేట జిల్లా బ్యూరో( జనం సాక్షి)**

నారాయణపేట మండలం కోటకొండ గ్రామంలో న్యాయవాది సీతారామరావు నివాసంలో శుక్రవారం జరిగిన శ్రీనివాస కళ్యాణంలో ఎమ్మెల్యే చిట్టెం పరిణికా రెడ్డి పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో సదాశివరెడ్డి ప్రభంజన్ రావు సీతారామారావు భరత్ దితరులు పాల్గొన్నారు.



## నర్సాపూర్ సభకు వెళ్లిన

## కాంగ్రెస్ నాయకులు

**కొల్చారం ఏప్రిల్ 12 (జనం సాక్షి)**

మండలం నుండి నర్సాపూర్లో నిర్వహిస్తున్న కాంగ్రెస్ కార్యకర్తల సమావేశానికి పెద్ద ఎత్తున కార్యకర్తలు తరలి వెళ్లారు. పార్లమెంట్ ఎన్నికల నేపథ్యంలో నియోజక వర్గస్థాయి ముఖ్య కార్యకర్తల సన్నాహక సమావేశంకి మండల పార్టీ అధ్యక్షులు మల్లేశం గౌడ్ ఆధ్వర్యంలో కార్యకర్తలు తరలి వెళ్లారు. మతం పేరు అడ్డుపెట్టుకొని బిజెపి రాజకీయాలు చేస్తుందని వచ్చే ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ ఘన విజయం సాధిస్తుందని ఆశాభావం వ్యక్తం చేశారు. పార్లమెంట్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ చేపట్టిన ఆరు గ్యారెంటీ పథకాలను ప్రజలకు వివరించి కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి గెలుపు కోసం కృషి చేస్తామని ఈ సందర్భంగా వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో మహేశ్వర్ రెడ్డి, గోవర్ధన్, మన్నె శీను, తదితరులు పాల్గొన్నారు.

# పాలమూరు బూత్ స్థాయి కార్యకర్తల సమావేశానికి బయలుదేరిన బీజేపీ నాయకులు

**మఖ్తల్ ఏప్రిల్ 12 (జనంసాక్షి)**

నేడు పాలమూరులో బిజెపి అభ్యర్థి డి.కే.అరుణమ్మ అధ్యక్షతన జరిగే పార్లమెంట్ బూత్ స్థాయి కార్యకర్తల సమావేశానికి బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు బీ.కొండయ్య ఆధ్వర్యంలో బిజెపి నాయకులు పాలమూరు కు బయలుదేరి వెళ్లారు. ఈ సందర్భంగా కొండయ్య మాట్లాడుతూ ప్రస్తుతం దేశంలో మరియు రాష్ట్రంలో మోది హవా నడుస్తుం దని అన్నారు. ప్రతి బూత్ అధ్యక్షులు కార్యకర్తలు బిజెపి పథకాలు ప్రజలోపలికి తీసుకెళ్ళాలని పిలుపునిచ్చారు. గ్రామ పంచా యితీలో ప్రతి పథకం కేంద్ర ప్రభుత్వం ఇచ్చిందేనని గ్రామ స్థాయిలో ప్రస్తుతం ఇప్పటివరకు జరిగిన ప్రతి అభివృద్ధి నిధులు కేంద్ర ప్రభుత్వానిదేనని అన్నారు. వీటన్నిటినీ పట్టణాలలో గ్రామాల్లో ప్రతి ఒక్కరూ గడప



గడపకు తీసుకెళ్లి అరుణమ్మను భారీ మెజార్టీతో గెలిపించాలని బూత్ స్థాయి కార్యకర్తలకు దిశ నిర్దేశం చేశారు. ఈ కార్యక్రమంలో బిజెపి జిల్లా నాయకులు కర్నె స్వామి, ప్రతాప్ రెడ్డి, కల్లురి నాగప్ప, మండల అధ్యక్షులు చిట్యాల లక్ష్మణ్, ప్ర.కార్య కార్యదర్శులు నరేందర్, లింగం, శ్రీకాంత్,, శ్రీనివాస్, ఆంజనేయులు, రాజగౌడ్, బీ.రాజు తదితరులు పాల్గొన్నారు.

# జిఎంఆర్ వరలక్ష్మి ఫౌండేషన్ ఆధ్వర్యంలో చలివేంద్రం ఏర్పాటు

**తూప్రాన్ ఏప్రిల్ 12 (జనం సాక్షి):**

వాహనదారుల దాహార్తిని తీర్చడానికి చలివేంద్రాలు ఎంతో ఉపయోగపడతాయని జిఎంఆర్ పోచంపల్లి హైవే ప్రాజెక్టు మేనేజర్ వెంకటరమణ తెలిపారు. తూప్రాన్ పురపాలక పరిధిలోగల తూప్రాన్ టోల్ ప్లాజా వద్ద జియంఆర్ వరలక్ష్మి ఫౌండేషన్ మరియు జియంఆర్ పోచంపల్లి ఎక్స్ప్రెస్ వేస్ లిమిటెడ్ వారి ఆధ్వర్యంలో చలివేంద్రము ఏర్పాటు చేసారు. మండు వేసవిలో వాహనదారుల దాహార్తిని తీర్చేందుకు ఏర్పాటుచేసిన చలివేంద్రాన్ని జియంఆర్ పోచంపల్లి హైవేస్ ప్రాజెక్టు మేనేజర్ వెంకటరమణ ప్రారంభించారు. జియంఆర్ పోచంపల్లి హైవేస్ మేనేజర్ వెంకటరమణ మాట్లాడుతూ ప్రతి సంవత్సరం జి.యం.ఆర్ సంస్థ వారు





తూప్రాన్ టోల్ ప్లాజా వద్ద మండు వేసవిలో జాతీయ రహదారులపై ప్రయాణించే వాహనదారుల దాహార్తిని తీర్చేందుకు చలివేంద్రాన్ని ఏర్పాటు చేస్తున్నామని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో జి యంఆర్ పోచంపల్లి హైవేస్ సిబ్బంది పరందామన్, ప్రవీణ్ కుమార్, ప్రవీణ్, సతీష్ కుమార్ పట్నాయక్, నీలేష్ కుమార్, చరణ్ కుమార్, రక్ష సిబ్బంది మరియు ఫౌండేషన్ ఇంచార్జ్ శ్రీనివాస్ పాల్గొన్నారు.



## మృతుని కుటుంబానికి ఆర్థిక సహాయం

**కల్వకుర్తి ఏప్రిల్ 12(జనం సాక్షి)**

కల్వకుర్తి మండలం జిలేళ్ళ గ్రామానికి చెందిన ఎముక రాములు (సత్తరు) అనారోగ్యంతో మరణించడం జరిగింది. వారి కుటుంబ ఆర్థిక పరిస్థితుల దృశ్య వారి కుటుంబానికి ముత్యాల రమేష్ ఆధ్వర్యంలో ఎముక జంగయ్య, పట్టపర్ల పాండు గౌడ్, చాంది ప్రశాంత్ రెడ్డి, కొమ్మ గోని సురేందర్ గౌడ్, చిక్కొండ ఆంజనేయులు, పాండు రంగ రెడ్డి, కొమ్మగోని కోదండపని విరి సహకారంతో 6000 రూపాయలు వారి కుటుంబానికి ఆర్థిక సాయం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వారి కుటుంబ సభ్యులను ఓదార్చి అధైర్య పడొద్దు అండగా ఉంటామని భరోసా కల్పించారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ ఎముక జంగయ్య, మాజీ ఉప సర్పంచ్ పాండు గౌడు, మాజీ వార్డు సభ్యులు పాండురంగ రెడ్డి, దళిత జర్నలిస్టుల ఫోరమ్ కల్వకుర్తి నియోజకవర్గ అధ్యక్షులు ముత్యాల నరేష్, గుమ్మకొండ విష్ణు, కట్ట రమేష్, శ్రీను తదితరులు పాల్గొన్నారు.



## నూతన వధూవరులకు సీపీఐ నేతల ఆశీర్వాదం

**చేర్యాల ఎప్రిల్ 12 (జనం సాక్షి) :**

చేర్యాల మండలంలోని పోతిరెడ్డి పల్లి గ్రామానికి చెందిన బీఆర్ఎస్వీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి జింకల పర్వతాలు సోదరి భాగ్యలక్ష్మి-నర్సింహా యాదవ్‌ల నిచ్చితార్థ వేడుకలు శుక్రవారం మండల కేంద్రంలోని శివ ప్రసన్న గార్డెన్‌లో అంగరంగ వైభవంగా నిర్వహించారు. నూతన కాబోయే వధూవరులను సీపీఐ నాయకులు ఆశీర్వదించారు. ఈకార్యక్రమంలో సీపీఐ సిద్దిపేట జిల్లా కార్యవర్గ సభ్యులు అందె అశోక్, ఎంపీటీసీల ఫోరం మండల అధ్యక్షుడు గూడూరు బాలరాజు, సీపీఐ జిల్లా సమితి సభ్యులు ఈరి భూమయ్య, మద్దూరు మండల కార్యదర్శి జంగిలి యాదగిరి, సీపీఐ మండల కమిటీ సభ్యుడు కత్తుల భాస్కర్ రెడ్డి, అందె బాబు, సిద్దిరాం భద్రయ్యలు ఉన్నారు.



## ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని కలిసిన ముదిరాజ్‌లు

**చేర్యాల ఎప్రిల్ 12 (జనం సాక్షి) :**

రాష్టంలో ముదిరాజ్‌ల సమస్యలు పరిష్కరించాలని కోరుతూ తెలంగాణ ముదిరాజ్ జేఏసీ జనరల్ సెక్రెటరీ భీమ లక్ష్మణ్ ముదిరాజ్ ఆధ్వర్యంలో శుక్రవారం హైదరాబాద్‌లోని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ని మర్యాదపూర్వకంగా కలిసి వినతిపత్రం సమర్పించారు. రాష్ట్రంలో ముదిరాజ్ కులస్తులు ఎదుర్కొంటున్న పలు సమస్యలను సీఎం దృష్టికి తీసుకెళ్లారు. ముఖ్యమంత్రి సానుకూలంగా స్పందిస్తూ ముదిరాజులకు కాంగ్రెస్ ప్రభుత్వం ఎల్లప్పుడూ అండగా ఉంటుందని త్వరలోనే సమస్యలను పరిష్కరిస్తామని, పార్లమెంట్ ఎన్నికల తర్వాత నామినేటెడ్ పదవుల్లో కూడా అవకాశం కల్పిస్తామని హామీ ఇచ్చినట్లు తెలిపారు. అనంతరం ముదిరాజ్ జేఏసీ నాయకులు సీఎం కు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కన్వీనర్ లక్ష్మీనారాయణ ముదిరాజ్, వైస్ చైర్మన్ సుధాకర్ ముదిరాజ్, జనరల్ సెక్రెటరీ బీమా లక్ష్మణ్, ముదిరాజ్ మహిళా కన్వీనర్ పుష్పలత ముదిరాజ్ పాల్గొన్నారు.



## వంశీచందర్ రెడ్డిని అత్యధిక మెజారిటీతో గెలిపించండి

మక్తల్ ఏప్రిల్ 12 (జనం సాక్షి)
ఉట్కూర్ మండలం బిజ్జారం గ్రామంలో సిపిఐ ఎంఎల్ ప్రజాపంథా మహబూబ్ నగర్ జిల్లా అధ్యక్షుడు కిష్టా రెడ్డి, సలీం, పాత పల్లి మాజీ సర్పంచులు ఎర్రప్ప, అశోక్‌ని వారి పార్టీ కార్యాయంలో కలిసి కాంగ్రెస్ పార్టీకి మద్దతు ఇచ్చి వంశీ చంద్ రెడ్డిని అత్యధిక మెజార్టీతో గెలిపించి పార్లమెంట్‌కు పంపాలని ఉట్కూర్ మండల కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ బంగ్ల లక్ష్మీకాంత్ రెడ్డి అన్నారు. వంశీచందర్ రెడ్డి గెలుపులో మీ పార్టీ నాయకులు, కార్యకర్తలు భాగస్వాములు కావాలని కోరారు. అనంతరం బిజ్జారం, అవుసలోని పల్లి, పెద్దజట్రం గ్రామాల కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలతో కలిసి మాట్లాడారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ పరిశీలకులు రాహుల్, ఉట్కూర్ మండల పరిశీలకులు ఘన్ రాజు, సూర్యప్రకాష్ రెడ్డి, బస్వారాజ్ గౌడ్, నాజెమ్మ గోపాల్‌రెడ్డి, పులిమామిడి మాజీ సర్పంచ్ చిన్న సూరయ్య గౌడ్, ఉట్కూర్ మైనార్టీ అధ్యక్షుడు జలాల్, టౌన్ అధ్యక్షుడు లింగంగౌడ్, సుధాకర్ రెడ్డి, నర్వ సింగిల్ విండో మాజీ వైస్ చైర్మన్ బలరాంగౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## శాంతి భద్రతల పరిరక్షణ కొరకే కమ్యూనిటీ కాంటాక్ట్ ప్రోగ్రాం

అదేవిధంగా మాదక ద్రవ్యాలను, గంజాయి వంటి మత్తు పదార్థాలను, పేలుడు పదార్థాల కొరకు విస్తృత తనిఖీలు నిర్వహించారు. ఈ సందర్భంగా గోపాల్‌పేట్ గణేష్ పోలీస్ స్టేషన్, హన్మండ్ల గడ్డ ,రామ్ నగర్ పరిధిలో ఎలాంటి పేపర్లు లేని, సరైన నంబర్ ప్లేట్స్ లేని 28 వాహనాలు సీజ్ చేయడం జరిగింది. అందులో 08 నంబర్ ప్లేట్ లేని వాహనాలు, 20 ఎలాంటి పత్రాలు లేని వాహనాలు అదేవిధంగా వాహనాలు నడిపే ప్రతి ఒక్కరు తప్పనిసరిగా వారి వాహనాలకు ఆర్‌సి, ఇన్సూరెన్స్, మైనర్లకు వాహనాలు ఇవ్వవద్దని, త్రిబుల్ రైడింగ్ వెళ్లవద్దని, మరియు డ్రైవింగ్ లైసెన్స్ కలిగివుండాలని తెలిపారు. ఈ కమ్యూనిటీ కాంటాక్ట్ ప్రోగ్రాంకి సహకరించిన ప్రజలకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో వనపర్తి సర్కిల్ ఇన్స్పెక్టర్ నాగ భూషణ రావు, వనపర్తి సర్కిల్ ఎస్సైలు ఏఎస్ఐలు, హెడ్ కానిస్టేబుల్, కానిస్టేబుల్, హోమ్ గార్డ్స్ పాల్గొన్నారు.

## గంజాయి సేవిస్తున్న నలుగురు యువకుల అరెస్ట్

నమ్మదగిన సమాచారం మేరకు టాస్క్ ఫోర్స్ పోలీసులు దాడి చేయగా మొత్తం శెట్టిపల్లి చౌరస్తా సమీపంలోని పంట పొలాలలో గంజాయి సేవిస్తున్న మెదక్ మండలం చిట్యాల గ్రామానికి చెందిన ఇద్దరు యువకులు కొల్చారం మండలం అప్పాజపల్లి గ్రామానికి చెందిన ఒక యువకుడు పతంజలి పల్లి గ్రామానికి చెందిన ఒక యువకుడు పట్టుబడ్డారు. వీం భద్రనుండి నాలుగు సెల్ ఫోన్లు, గంజాయి ప్యాకెట్లు, మద్యం సీసాలు, ఒక పల్సర్ బైక్ను స్వాధీనం చేసుకున్నట్లు తెలిసింది. వీరిని అరెస్టు చేసి కొల్చారం పోలీస్ స్టేషన్‌కు తరలించి కొల్చారం పోలీసులకు అప్పగించినట్లు సమాచారం.

## బిజెపి అభ్యర్థి భరత్ ప్రసాద్ గెలుపుకై ఇంటింటా ప్రచారం

మొదటి పేజీ తరువాయి..
ఈ ప్రచారంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న బిజెపి జిల్లా అధ్యక్షులు డి. నారాయణ, సర్పంచుల సంఘం మాజీ రాష్ట్ర అధ్యక్షులు పురుషోత్తం రెడ్డి మాట్లాడుతూ నాగర్కర్నూల్ పార్లమెంట్ అభ్యర్థి యువ నాయకుడు పోతుగంటి భరత్ ప్రసాద్‌కు అందరూ మద్దతుగా నిలబడాల్సిన అవసరం ఉందన్నారు. ప్రధానమంత్రిగా మూడవసారి నరేంద్ర మోడీకి అవకాశం ఇవ్వాలంటే నాగర్కర్నూల్ నియోజకవర్గంలోని ప్రజలందరూ బిజెపి పార్టీకి మద్దతుగా నిలబడి కమలం పువ్వు గుర్తుకు ఓటు వేసి భారీ మెజారిటీతో భరత్ ప్రసాద్‌ను గెలిపించాలన్నారు. ఈ కార్యక్రమంలో ఐటీ సెల్ కన్వీనర్ విరాట్ బూత్ అధ్యక్షులు చరణ్ హరీష్, వీరబ్రహ్మం తదితరులు పాల్గొన్నారు.

# రాయపోల్ మండల బిఆర్ఎస్ పార్టీలో ముసలం

- ప్రస్తుత కమిటీలను మార్చి నూతన కమిటీలను ఏర్పాటు చేయాలి
- కార్యకర్తలను పట్టించుకోని మండల బాధ్యులు
- బిఆర్ఎస్ పార్టీ నాయకులు గల్వ సందీప్ రెడ్డి,సుంచనకోట మహేష్

దౌల్తాబాద్ ఏప్రిల్ 12 (జనం సాక్షి)
సాధారణ శాసనసభ ఎన్నికల్లో రాష్ట్రంలో అధికారం కోల్పోయిన, బీఆర్ఎస్ దుబ్బాకలో మాత్రం 54 వేల మెజార్టీతో గెలుపొందింది. కాగా ఎన్నికలు గడిచి మూడు నెలలు గడవకముందే పార్టీలో ముసలం మొదలైంది. సుదీర్ఘ కాలంగా పనిచేస్తున్న మండల నాయకులు, కార్యకర్తలకు సమాచారం ఇవ్వకుండానే కార్యక్రమాలు చేయడం ఎంతవరకు సమంజసమని రాయపోల్ మండలం బీఆర్ఎస్ పార్టీ యువజన విభాగం నాయకులు గల్వ సందీప్ రెడ్డి, చుంచనకోట మహేష్ గౌడ్ ఆవేదన వ్యక్తం చేశారు. శుక్రవారం రాయపోల్ మండల కేంద్రంలో విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మండలంలోని ఏ కార్యక్రమం జరిగిన సమాచారం కార్యకర్తలకు ఇవ్వడం లేదని, ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్ రెడ్డి మండలంలో పర్యటించిన సమాచారం లేకపోవడం కార్యకర్తల్లో ఆందోళన కలిగిస్తుందన్నారు. సుదీర్ఘకాలంగా పార్టీలో



పనిచేస్తున్న వారికి అవకాశాలు రావడంలేదని, పదవులు ఉన్నవారే మళ్లీ మళ్లీ పొందుతూ పార్టీ కోసం శ్రమిస్తున్న వారికి అవకాశం దక్కకుండా చేస్తున్నారని వారు పేర్కొన్నారు. ఏ పార్టీకైనా కార్యకర్తలే పట్టుకొమ్మలని కార్యకర్తలు లేనిది ఏ పార్టీ మనుగడ సాధించలేదన్నారు. ఇప్పటికైనా పార్టీలో సుదీర్ఘకాలంగా కష్టపడుతున్న కార్యకర్తలను గుర్తించి వారికి తగిన అవకాశాలను కల్పించాలన్నారు. క్రమశిక్షణతో సుదీర్ఘంగా పనిచేస్తున్న కార్యకర్తలకు సరైన గుర్తింపు రాకుండా కొంతమంది నాయకులు వ్యవహరిస్తున్నారని, వారి కారణంగా పార్టీకి నష్టం వాటిల్లే అవకాశం ఉంది. రాష్ట్రంలో బీఆర్ఎస్ పార్టీ అధికారం కోల్పోయి గడ్డు పరిస్థితిని ఎదుర్కొంటుంటే కార్యకర్తలను సమన్వయం చేస్తూ దిశా నిర్దేశం చేస్తూ పార్టీని బలోపేతం చేసే నాయకులు కరవయ్యారు. రాబోయే పార్లమెంటు ఎన్నికలలో కార్యకర్తలు అభ్యర్థి గెలుపు కోసం కష్టపడి పని చేయాలంటే పార్టీలో అసమ్మతి లేకుండా సమన్వయం పార్లమెంట్ ఎన్నికల తర్వాత స్థానిక సంస్థల ఎన్నికలు కూడా రాబోతున్నాయి కాబట్టి పార్టీ బలోపేతం కోసం అధిష్టానం దిద్దుబాటు చర్యలు గ్రామస్థాయి నుంచి నూతన కమిటీలను ఎన్నుకొని కష్టపడే కార్యకర్తలను గుర్తించి పార్టీ పదవులలో అవకాశం కల్పించాలని పేర్కొన్నారు. రాయపోల్ మండలం బీఆర్ఎస్ పార్టీలో నెలకొన్న పరిస్థితులపై జిల్లా అధ్యక్షులు ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్ రెడ్డి దృష్టికి తీసుకెళ్తామన్నారు. ప్రస్తుతం ఉన్న గ్రామ కమిటీలు మండల కమిటీలను మార్పులు చేసి నూతన కమిటీలు ఎన్నుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు ఇషాక్, నవీన్ స్వామి, నాగరాజు, సందీప్, భాను,రవి,అరుణ్ తదితరులు పాల్గొన్నారు.

# అంబ దాబ హోటల్‌ను ప్రారంభించిన చెరుకు శ్రీనివాస్ రెడ్డి

దౌల్తాబాద్ ఏప్రిల్ 12 (జనం సాక్షి)
మండల కేంద్రమైన దౌల్తాబాద్‌లోని రామయంపేట రహదారిలో నూతనంగా నిర్మించిన అంబ దాబ హోటల్ ను శుక్రవారం దుబ్బాక కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి, మాజీ మంత్రి చెరుకు ముత్యం రెడ్డి తనయుడు చెరుకు శ్రీనివాస్ రెడ్డి దాబాను ప్రారంభించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ నాన్నగారు మంత్రిగా ఉన్న కాలంలో దౌల్తాబాద్ మాములు గ్రామంగా ఉండేది అన్నారు. 20 సంవత్సరాల్లో దౌల్తాబాద్ పట్టణంగా మారిపోవడం సంతోషకరంగా ఉందన్నారు.మనం చదువుకునే రోజులలో ఇలాంటి దాబాలు హైదరాబాద్ చుట్టుముట్టు ప్రాంతాలలో ఉండేవి,కానీ నేడు మండల స్థాయికి మొదలుకొని పెద్ద గ్రామ పంచాయతీల గ్రామాలలో ఇలాంటి దాబాలను ఏర్పాటు చేయడం ఎంతో సంతోషంగా ఉందని ఆయన అన్నారు.గతంలో యువతకు రుచికరమైన భోజనం తినేందుకు దూర ప్రాంతాలకు వెళ్లి వచ్చే రహదారిలో ప్రమాదాలు జరిగేవి అన్నారు. ఇప్పుడు యువత కోసం మండల కేంద్రాల్లో ఇలాంటివి ఏర్పాటు చేయడం సంతోషకరంగా ఉందని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షుడు పడాల రాములు, మండల ఎస్సీ సెల్



అధ్యక్షుడు బందారు లాలు, ఉపాధ్యక్షులు మద్దెల స్వామి, దౌల్తాబాద్ మాజీ సర్పంచ్ ఆది వేణుగోపాల్, కాంగ్రెస్ నాయకులు పడాల మల్లేశం, దాకోళ్ల ఆంజనేయులు గౌడ్, మాజీ ఎంపీటీసీ లలిత కృష్ణారావు, రమేష్, దాబ యజమాని, తదితరులు పాల్గొన్నారు.



## జిపిఎల్ -10 బహుమతుల ప్రధానం

శ్రీరంగాపూర్ ఏప్రిల్ 12( జనం సాక్షి)
శ్రీరంగాపూర్ మండల కేంద్రంలోని జానంపేట గ్రామంలో ఉగాది పండుగ ను పురస్కరించుకుని నిర్వహించినటువంటి జేపిఎల్-10 క్రికెట్ టోర్నమెంట్‌లో భాగంగాగెలుపొందిన టీమ్‌లకు బహుమతులు ప్రధానం దానం చేశారు. ఈ =బహుమతుల ప్రధానం శ్రీరంగాపూర్ మండల కాంగ్రెస్ నాయకులు బీరం రాజశేఖర్ గారి ఆధ్వర్యంలో రెడ్డిబహుమతు వనపర్తి నియోజకవర్గ ఎమ్మెల్యే తుడి మెగా రెడ్డి మొదటి బహుమతి 20వేలు రెండవ బహుమతి 15 వేల రూపాయలు ఇవ్వడంజరిగింది. ఈ కార్యక్రమానికి టీ-షర్ట్స్ స్పాన్సర్ సాయి చరణ్ రెడ్డి ఇవ్వడం జరిగింది. ఈ జెపిఎల్-10 క్రికెట్ టోర్నమెంట్లో ఫస్ట్ అండ్ సెకండ్ కప్ నాగరాజు చారి ఇవ్వడం జరిగింది. మ్యాన్ ఆఫ్ ద మ్యాచెస్ స్పాన్సర్ టివిఆర్ యువసేన శివ కుమార్. ఈ జె పి ఎల్-10 విన్నర్స్ టీం ఆధ్య వారియర్స్ రన్నర్స్ టీంమహి సూపర్ కింగ్స్. ఈ కార్యక్రమంలో శ్రీరంగాపూర్ మండల కాంగ్రెస్ నాయకులు బీరం రాజశేఖర్ రెడ్డి, మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు చిన్నా గౌడ్ మండల ఎస్సీ సెల్ ఉపాధ్యక్షులు కురుమన్న, మండల ఎస్సీ సెల్ ప్రధాన కార్యదర్శి ఆశన్న, జానంపేట నాయకులు ఉమర్, విజయకుమార్ రెడ్డి, నరసింహ, శివుడు, నాగరాజు ఆచారి, శివకుమార్ టివిఆర్ యువసేన, ఇమ్రాన్ వెంకటాపూర్ కాంగ్రెస్ నాయకులు ప్రవీణ్ కుమార్, ఆయా టీం ప్లేయర్స్ మరియు జానంపేట గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## సైబర్ మోసాల పట్ల జాగ్రత్తగా ఉండండి

వీపనగండ్ల, ఏప్రిల్ 12 (జనం సాక్షి).
వీపనగండ్ల మండల ప్రజలు సైబర్ నేరగాళ్లు చేసే మోసాల పట్ల అప్రమత్తంగా ఉండాలని స్థానిక ఎస్సై నందికర్ తెలిపారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. సైబర్ మోసాల పట్ల మండల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, మన జాగ్రత్తతోనే సైబర్ మోసాలకు చెక్ పెట్టవచ్చని ఎస్సై నందికర్ అన్నారు. సైబర్ మోసగాళ్లు ఏటీఎం కార్డు సంఖ్య, సీవీసీ సంఖ్య, ఓటీపీ సంఖ్య అడిగితే ఎవరు కూడా వారికి చెప్పొద్దని తెలిపారు. మండల ప్రజలు సైబర్ మోసాల పట్ల అప్రమత్తంగా ఉంటూ మోసాలు జరుగు విధానం పట్ల అవగాహన ఉంటే చాలా వరకు నేరాలను తగ్గించవచ్చని అన్నారు. అదేవిధంగా ఒక వ్యక్తికి ఏదైనా ఆశ చూపించి తక్కువ కాలంలో ఎక్కువ డబ్బులు వస్తాయని,అతని నుంచి వ్యక్తిగత సమాచారం తీసుకుని సైబర్ నేరం చేయడం జరుగుతుందని పేర్కొన్నారు. వ్యక్తిగత సమాచారం కోసం బ్యాంకు అకౌంట్,పాన్ కార్డు,ఇతర అకౌంట్లు బ్లాక్ అవుతుందని భయపెట్టి వారి నుంచి సమాచారాన్ని సేకరించి బ్యాంకు ఖాతాలో ఉన్నటువంటి డబ్బును సైబర్ నేరగాళ్లు తీసుకునే అవకాశం ఉందని అన్నారు. ఇదే కాకుండా లాటరీ తగిలిందని మీకు పర్సనల్ లోన్ వస్తుందని ఫోన్ కాల్ గాని,మెసేజ్ గాని వచ్చినట్లయితే తొందరపడకుండా ఇలాంటి వాటికి సమాధానం ఇవ్వకూడదని తెలిపారు. సైబర్ క్రైమ్ జరిగినట్లు అనిపిస్తే బాధితులు వెంటనే 1930కు కాల్ చేసి ఫిర్యాదు చేయాలని ఎస్సై తెలిపారు.అపరిచిత వ్యక్తుల నుంచి వచ్చే వీడియో కాల్స్ లిఫ్ట్ చేయకూడదు. ఒకవేళ వీడియో కాల్ లిఫ్ట్ చేస్తే వాళ్లు నగ్నంగా ఉండి మీరు చేసిన వీడియో కాల్ రికార్డు చేసి,మిమ్మల్ని బెదిరించి డబ్బులు డిమాండ్ చేసే అవకాశం ఉందని తెలిపారు. సైబర్ నేరగాళ్లు మీ బ్యాంకు ఖాతా నుండి డబ్బులు డ్రా చేసినట్లుగా మీకు అనిపిస్తే వెంటనే 1930 ఫోన్ చేసి వివరాలు తెలియజేయాలని చెప్పారు.

